విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 16, నవంబరు 2023 4 పేజీలు

అత్యంత పారదర్శకంగా ఓటర్ల సవరణ

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు: జిల్లాలో సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియ అత్యంతపారదర్శకతతో కొన సాగుతుందని, పెండింగ్లో వున్న క్లెయిమ్స్ అబ్జెక్షన్స్ను డిసెంబర్, 26వ తేదీనాటికి పరిష్కరించడం జరుగు తుందని జిల్లాకలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియపై గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిశం బరు 9వరకు స్వీకరించిన అభ్యంతరాలను డిశంబరు26 వతేదీ నాటికి పారదర్శకంగా పరిశీలించి పరి ష్కరించిస్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి కృషిచేస్తున్నామని కలెక్టర్ తెలి పారు. జిల్లాలో సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియ అత్యంత పారదర్శ కతతో కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 4,5 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో స్పెషల్ కాంపెయిన్ నిర్వహించి క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ను స్వీకరించడం జరిగిందని,

2లో

రైతులకు నీరందించకపోతే వైసీపీకి పతనం తప్పదు

- సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య, రైతు సంఘ నాయకులు పి.శ్రీరాములు హెచ్చరిక

విశాలాంధ్ర - కావలి: జిల్లాలో రైతులకు నీరందించకపోతే ఈ ప్రభుత్వం కూలిపోవడం కావడం ఖాయమని జిల్లా సిపిఐ కార్యదర్శి దామా అంకయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షపాతం లేక రైతాంగం అల్లాడిపోతు న్నారని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నీటి సంఘ సమావేశంలో జిల్లా కలెక్టర్, మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన పెన్నా డెల్టా ప్రాంతంలో రెండు లక్షల 20 వేల ఎకరాలకు నీరు అందిస్తామని తీర్మానించడం శోచనీయమన్నారు. మిగతా ప్రాంతాలు, మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి, ఆత్మకూరు, కావలి, కందుకూరు పరిస్థితి ఏంటి అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి కూడా డెల్టా ప్రాంతాలైన దగదర్తి ,అల్లూరు కు నీరు ఇస్తే సరిపోతుందని చెప్పటం సబబు కాదన్నారు. మరి కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం, కావలి రూరల్ మండల రైతులకు ఎమ్మెల్యే ఏం సమాధానం చెప్తారో తెలపాలన్నారు. మిగతా ప్రాంతాల్లో కూడా వైసీపీకి సంబంధించిన రైతాంగం ఉందన్నారు. వారిని దృష్టిలో పెట్టుకొని అయినా రైతులకు నీరు అందించే దిశగా ఎమ్మెల్యేలు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలా చేయని యెడల రాబోయే ఎన్నికల్లో మీకు ప్రజలు బుద్ధి చెప్తారని తెలిపారు. రాష్ట్రంలో వర్షం లేక రైతులు అల్లాడిపోతుంటే కరువు మండలాలుగా ప్రకటించేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేయటం దుర్మార్గమన్నారు. ఈ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదన్నారు. గత 14 నెలలుగా ఇరిగేషన్ కాలువలపై ఉన్న లస్కర్లకు కూడ వేతనాలు ఇవ్వకపోవడం కూడా దారుణం అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ఇరిగేషన్ అధికారులు స్పందించి సోమశిల జలాశయంలో ఉన్న నీటిని అన్ని ప్రాంతాలకు సర్దుబాటు చేయాలని కోరారు. ఈనెల 20, 21వ తేదీలలో విజయవాడ ధర్నా చౌక్ లో భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున రైతాంగం పక్షాన పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు పాఠశాలలో వుండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు: గ్రామాలలో బడి బయట డ్రాప్స్ అవుట్ గా మిగిలి ఉన్న పిల్లలందరూ నూరు శాతం పాఠశాలలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు, గ్రామ సంక్షేమ కార్యదర్శు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణ అన్నారు. బుధవారం ఆయన వెంకటాచలం మండలం చెముడుగుంట జిల్లా పరిషత్ హై స్కూల్ , కుంకుమపూడి అంగన్వాడీ కేంద్రం, కసుమూరు కొండ కింద కాలనీ వద్ద ఫ్యామిలీ డాక్టర్ అమలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చెముడు గుంట జిల్లా పరిషత్ హైస్కూల్లో పిల్లలు ఎక్కువ మంది చేరే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ అరుణమ్మకు సూచించారు. మూడవ తరగతి నుండి పదో తరగతి వరకు ఉన్న పాఠశాలలో 12 మంది టీచర్లు, అధునాతన భవనాలు ఉండగా కేవలం 216 మంది విద్యార్థులు ఉండటంతో %రీతివఅస్త్రీ% పెంచేందుకు చర్యలు తీసుకోవాలని హెచ్.ఎం ను ఆదేశించారు. డ్రాప్ ఔట్ లను గుర్తించి బడి మా నిన పిల్లలందరిని పాఠశాలలకు తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి తప్పిన వారినందరిని ఫీజులు కట్టించి పాఠశాలకు తీసుకువచ్చి మంచి బోధన ఇచ్చి మంచి మార్కులతో పాస్ అయ్యేవిధంగా చూడాలన్నారు. ఖాళీ గా వున్న వారిని స్కిల్ సెంటర్లో చేర్పించి శిక్షణ ఇవ్వాలన్నారు. పాఠశాలలో నాడు నేడు కింద జరుగుతున్న పెయింటింగ్, త్రాగునీటి వసతి తదితర అంశాలపై ఆరా తీశారు. పిల్లలకు అనువుగా ఉండే

2లో

రైతుల అభ్యున్నతి కోసమే వ్యవసాయ సమీక్ష

వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు కృషి

గడప గడపకు మన ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు

ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర-మర్రిపాడు: మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గ రైతాంగం ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, భవిష్యత్తులో ఇలాంటివి జరిగిన రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అంద చేసేందుకు వ్యవసాయరంగంలో నిష్ణాతులైన వారితో డిసెంబర్ 9న వ్యవసాయ సమీక్ష నిర్వహిస్తున్నామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం మర్రిపాడు మండలం భీమవరం సచివాలయం పరిధిలోని పొంగూరు కండ్రిక గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం గ్రామంలో ప్రతి గడపకు వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ లబ్ది కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సచి వాలయం పరిధిలో అర్హులైన అందరికి సంక్షేమ పథ కాలను అందించారని అన్నారు. చిన్న చిన్న కారణాలతో అనర్హులుగా ఉన్న వారిని సైతం జగనన్న సురక్ష కార్య క్రమం ద్వారా అర్హులను చేసి వారికి సంక్షేమ పథకాలను అందచేశారన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా రూ.20 లక్షలు నిధులు మంజూరయ్యాయని, అదనంగా మరో రూ.20లక్షలు నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. అంతేకాక అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామంలో అవసరమైన సీసీరోడ్లు, సైడ్ డ్రైన్లు లాంటి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, మిగిలిన పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. డిసెంబర్ 9వ తేది నిర్వహించే వ్యవసాయ సమీక్షలో వ్యవసాయరంగంలో నిష్ణాతులైన వారిని పిలిపించి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందచేసే విధంగా చర్యలు తీసుకోనున్నామని వివరించారు. ప్రతి సంవత్సరం వ్యవసాయ సమీక్షల ద్వారా వారు అందచేసిన సలహాలు, అభివృద్ధి గురించి తెలుసుకొనేందుకు వీలు కలుగుతుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 90 శాతం రైతులు ఉన్నందున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూరు యువత కోసం వ్యవసాయాధారిత పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని, వ్యవసాయ సమీక్షకు రైతులకు ఆహ్వానం పంపనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గుర్రం తిరుపాలు, మండల వైసీపీ కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, వైసిపి నాయకులు మాదాల సుబ్బారావు, చెవుల శ్రీనివాసులు, ఉగ్గంటి శ్రీనివాసులు, మౌలాలి, చంద్రా నారాయణ స్వామి, ఓంకారం శివ, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టోకు ప్రజాదరణ : ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణం 13వ వార్డు బండపాలెం, ఆనందపురం రోడ్డు ప్రాంతంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ పార్టీ మినీ మేనిఫెస్టోను వివరించిన నియోజకవర్గ ఇన్ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ.1500 జమ చేస్తాం.. తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట్లో చదివే పిల్లలందరికీ, ఒక్కొక్కరికి ఏడాది 15 వేల రూపాయలు అందిస్తాం...ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ... మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం...యువత కోసం 15 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ప్రతినెల 3 వేల రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి చెల్లి స్తాం... అన్నదాతలకు ప్రతి ఏటా 20 వేల రూపా యల ఆర్థిక సహాయం అందిస్తాం... పేదలు ఆర్థికంగా ఎదిగేలా పూర్ టు రిచ్ పథకం అమలు చేస్తాం..తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాలన్నీ ఎలాంటి నిబంధనలు లేకుం డా చంద్రబాబు నాయుడు గారు కచ్చితంగా అమలు చేస్తారని వివరిస్తూ, స్థానికులకు షూరిటీ బాండ్లను నాగేశ్వరరావు అందించారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్మోహన్ రెడ్డిని ఓడించాలంటే, తెలుగుదేశం పార్టీకి సహకరించాలని నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో కందు కూరులో తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు యల్లంటి మాల్యా ద్రి, స్థానిక నాయకులు, కనకరాజు, కోదండ రామయ్య, మాల్యాద్రి, రమణయ్య, అంజయ్య, హరి, సైమన్, భూసి రాజ,జక్కుల రవి,ప్రసాద్, వెంకటరావు, దార్ల శ్రీను, గెంటిణపల్లి బలరాం, గౌస్ బాషా, లక్ష్మయ్య, చరణ్, సాయి, వరప్రసాద్, లోకేష్, విశాక్, పెద్దకత్తుల రవి, కిషోర్, బాబీ,అభి, గోపి, భాబ్జి, మాధవ, గుమ్మడి మాల్యాద్రి, చెంచు కృష్ణ, మాచర్ల, కొటపూరి శ్రీను చేమిడిగుంట రాజ శేఖర్, పార్టీ నాయకులు, చిలకపాటి మధు, షేక్ రఫీ, వద్దెళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, ముచ్చు వేణు, కాకుమాని మాల్యాద్రి, పిరతల బాలాజీ, మంగపాటి శీను, ముప్పవరపు వేణు, లింగాబత్తిన మాల్యాద్రి, ఇతర నాయకులు పాల్గొన్నారు..

అత్యంత పారదర్శకంగా ఓటర్ల సవరణ

(మొదటి పేజీ తరువాయి)

అలాగే డిసెంబర్, 2, 3 తేదీల్లో కూడా స్పెషల్ కాంపెయిన్ నిర్వహించి క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోఈవీఎంలతొలిదశ తనిఖీ ప్రక్రియకూడాఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయడం జరిగిందని,ఈ ప్రక్రియకుసహకరించిన అన్నీరాజకీయపార్టీలకుధన్యవాదాలు తెలుపుతున్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల్లో బూత్లెవెల్ ఏజెంట్స్ ను పూర్తిస్థాయిలో నియ మించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచిం చారు. ఓటర్ల జాబితాలో నూరుశాతం అర్హులైన ఓటర్లు నమోదైవుండాలనే లక్ష్యంతో భారత ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు వారం వారం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి కృషిచేస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, వైఎస్ఆర్సిపిప్రతినిధులు వెంకట శేషయ్య,టిడిపిప్రతినిధులుభువనేశ్వరప్రసాద్,బిజెపి ప్రతినిధులు శ్రీనివాస్, బిఎస్పి ప్రతినిధులుశ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు పాఠశాలలో వుండాలి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. డ్రాప్ ఔట్ పై సంక్షేమ కార్యదర్శి సరైన సమాచారం ఇవ్వకపోవడంతో భాద్యతాయుతం గాపని చెయ్యాలని మందలించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి గంగా భవాని, సమగ్ర శిక్ష ఏపీసి, ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్, ఎండిఓ ముజీబున్నీ సా తాసిల్దార్, ఎంఈఓ, తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీలలో బరువు తక్కువగా ,ఎదుగుదలలేని పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. కుంకుమపుడి చెముడుగుంట అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ ఈరోజు సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. కుంకుమ పూడి అంగన్వాడి వర్కర్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడంతో ఆమెపై తగిన చర్య తీసుకోవాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించక పోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు రిజిస్టర్ లు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో పరిశీలన చేయకపోవడంపై సిడిపిఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెలా పిల్లల బరువు తీసే సమయంలో సి డి పిఓలు, సూపర్వైజర్లు తప్ప కుండా హాజరై అంగన్వాడి వర్కర్లకు సహకారం అందించాలన్నారు. ఐసిడిఎస్ పిడి హేనా సుజన్ , సీడిపిఒ పాల్గొన్నారు. అంతకు ముందు కసుమూరు లోని కొండ కింద కాలనీ వద్ద ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుతున్న తీరును పరిశీలించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పటిష్టంగా అమలు చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ వైద్య సిబ్బందికి సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను డాక్టర్ ప్రతిభ కలెక్టర్‌కు వివరించారు. ఈ పర్యటనలో డిఎం అండ్ హెచ్ఓ పెంచలయ్య పాల్గొన్నారు.

హరిప్రసాద్ కు నివాళులు అర్పించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గంలోని దగదర్తి మండలం సున్నపుబట్టి గ్రామానికి చెందిన యాకశిరి హరిప్రసాద్ మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం వారి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు వల్లెపు మల్లికార్జున, దొడ్ల దయాకర్, వల్లపు శ్రీనివాసులు, చేజర్ల ఇబ్రిన్, నగళ్ళ సాయి గణేష్, అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం ప్రతి కార్యకర్త ఒక గంట సమయం కేటాయించండి

విశాలాంధ్ర - కావలి : ప్రతి కార్యకర్త రోజులో ఒక గంట పార్టీకి పనిచేస్తే మన గెలుపు సులభతరం అవుతుందని నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర సభ్యులకు సూచించారు. నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆదేశానుసారం 4వ క్లస్టర్ ఇంచార్జ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర అధ్యక్షతన కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం క్లస్టర్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనిట్ ఇంచార్జ్ లు శానం హరి, ఏ వెంకటేశ్వర్లు, బూత్ కన్వీనర్లు, వార్డు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు బొమ్మి సురేంద్ర ప్రతి ఒక్కరితో మాట్లాడి తెలుగుదేశం పార్టీ గెలుపుకి తమవంతుగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి తగు సలహాలను వారి నుండి స్వీకరించారు. తదుపరి మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పుస్తక పఠనంతో మనోవికాసం

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: పుస్తక పఠనంతో మనోవికాసమని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తాటిపర్తి వెంకటేశ్వర్లు అన్నారు. బుచ్చిరెడ్డి పాలెం శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 56వ గ్రంథాలయ వారోత్సవాలలో రెండో రోజైన బుధ వారం పుస్తక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పుస్తకం ప్రతినిత్యం చదవటం వలన వివేకము, విజ్ఞానము, వికాసము, విచక్షణ, అభ్యు దయం కలుగుతాయన్నారు. పుస్తక పఠనం పిల్లలకు అలవాటుగా మార్చాల్సిన బాధ్యత తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాలని చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. పుస్తక ప్రదర్శనలో అన్ని రకాల పుస్తకాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కే. మంజులత, రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లిఖితను పరామర్శించిన రాజ్యసభ సభ్యులు బీద

విశాలాంధ్ర - కావలి : పట్టణానికి చెందిన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర - నిర్మల దంపతుల కుమార్తె లిఖిత అనారోగ్యం కారణంగా కొన్ని రోజులుగా చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స పొంది పునర్జన్మతో క్షేమంగా ఇంటికి వచ్చిన సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు బుధవారం వారి నివాసానికి వెళ్ళి లిఖితను పరామర్శించారు. ఈ సందర్భంగా మస్తాన్ రావు మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం లిఖితకు ఆరోగ్యం బాగలేక చెన్నై అపోలో ఆస్పత్రిలో ఉందని తనకు తెలిసిన వెంటనే చెన్నై అపోలో ఆస్పత్రికి వెళ్లడం జరిగిందని, అక్కడి వైద్యులతో లిఖిత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మంచి వైద్యం అందించాలని వైద్యులను కోరడం జరిగిందని తెలిపారు. ప్రాణాలతో తిరిగి రాదనుకున్న పరిస్థితిలో, లిఖిత కు దాతలు ఆర్ధికంగా సహాయ సహకారాలు అందించడం గొప్ప విశేషం అని తెలిపారు. ఆ క్లిష్ట పరిస్థితి లో నా సహాయ సహకారాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా లిఖిత తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి మీకు మేమందరం తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. బిఎంఆర్ ట్రస్ట్ ద్వారా త్వరలో లిఖిత కు అవసరమైన నాట్య కళా నిలయాన్ని కూడా నిర్మించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. డాక్టర్ బెజవాడ రవి కుమార్ మాట్లాడుతూ లిఖిత విషయం బీదా మస్తాన్ రావు కి తెలియజేసిన వెంటనే స్పందించి చెన్నై అపోలో ఆస్పత్రికి వెళ్లి పరామర్శించడమే కాకుండా, అక్కడి వైద్యులతో లిఖిత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, లక్ష రూపాయలు సహాయం అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే లిఖిత గురించి తెలిసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన దాతలు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, గంధం ప్రసన్నాంజనేయులు, యమ్ వియన్ ప్రసాద్ రావు, షేక్ ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రాష్ట్రప్రజల సమస్యలు తెలుసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని జేసీఎస్ కో -ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ అన్నారు. బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో పాల్గొన్న జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లా డుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమానికి జగనన్న పర్యాయ పదంగా మారారన్నారు. ప్రతి గడప గడపకు సంక్షేమం అర్హులైన వారికి కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా అమలు చేస్తున్నారన్నారు. సచివాలయం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించ జగనన్న పరి పాలనపై ప్రజా మద్దతు సేకరించుచున్నామని వైయస్సార్ సిపి అధ్యక్షుడు షేక్ రఫీ అన్నారు. స్థానిక సచివాలయం కోటారెడ్డి నగర్-2లో జరిగిన సభకు మున్సిపాలిటీ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు ముందుగా వార్డు పరిధిలో జరిగిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన వివరాలను వెల్లడించే బోర్డు ను ఆవిష్కరించారు అనంతరం కోటారెడ్డి హాస్పిటల్ సెంటరు లో పార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు క్లస్టర్ 1 నుంచి డోర్ టు డోర్ తిరిగి సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాలు వివరించారు. ఈకార్యక్రమం బి సి సెల్ జిల్లా అధ్య క్షులు జాజుల కోటేశ్వరరావు ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పక్రుద్దీన్ ఆలీ అహ్మద్ స్కందపురి జనార్దన స్వామి ఆలయం చైర్మన్ రావుల కొల్లు బ్రహ్మానందం అడ్మిన్ సెక్రటరీ ఆర్.బాగ్యలక్ష్మి సచివాలయం కన్వీనర్లు దేవిశెట్టి రాజేష్ దండేరమేష్ షేక్ రహీం పార్టీ నాయకులు దండేశ్రీను రేణమాల అయ్యన్న పవన్ కుమార్ గేరామనోహర్ ద్రోణాదుల చైతన్య ఈశ్వరరావు నగళ్ళ నారయ్య షేక్ హమీద్ మహబూబ్ బాషా శివకృష్ణ డి.ఆదిలక్ష్మి కామాక్షి గృహ సారథులు వాలంటీర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

CIN: L05005AP1990PLC011276

రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి. గూడూరు మండలం, నెల్లూరు జిల్లా, ఏపీ పిన్-524 002

ఫోన్: 0861-2331727, ఇమెయిల్: cs@sharatindustries.com, వెబ్‌సైట్ : www.sharatindustries.com

30 సెప్టెంబరు, 2023 తో ముగిసిన త్రైమాసిక మరియు అర్థ సంవత్సర కాలానికి ఒకటిగా కూర్చిన ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాల సంగ్రహం

మొత్తం వెరసి రూ.లక్షలలో (షేర్ డేటా కాకుండా)

వ. సం.	వివరాలు	త్రైమాసికం ముగింపు సెప్టెంబరు 30, 2023	అర్ధ సంవత్సర ముగింపు సెప్టెంబరు 30, 2023	త్రైమాసికం ముగింపు సెప్టెంబరు 30,2023	సంవత్సర ముగింపు మార్చి 31,2023
		ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేసినది
1	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం	9,725.56	17,732.71	9,838.79	33,600.72
2	మొత్తం ఖర్చులు	9,333.90	17,091.90	9,601.85	32,692.02
3	ఈ కాలానికి పన్నుకు ముందు నికర లాభం (పన్నుకు ముందు, ప్రత్యేకమైన మరియు /లేదా అసాధారణ ఐటెమ్‌లు)	391.65	640.81	236.94	908.69
4	ఈ కాలానికి పన్నుతర్వాత నికర లాభం (ప్రత్యేకమైన మరియు /లేదా అసాధారణ ఐటెమ్‌ల తర్వాత)	280.98	460.82	171.02	649.52
5	ఈ కాలానికి మొత్తంగా సమగ్ర ఆదాయం [ఈకాలాని (పన్నుతర్వాత)కి కలిగియున్న లాభం మరియు ఇతరత్రా సమగ్ర ఆదాయం] (పన్ను తర్వాత)	**280.98**	**460.82**	**171.02**	**638.26**
6	ఈక్విటీ వాటా మూలధనం	**2,391.25**	**2,391.25**	**2,391.25**	**2,391.25**
7	పునర్ మూల్యాంకన నిల్వ మినహాయించి ఇతర ఈక్విటీ				
8	ముఖ విలువ రూ.10 చొప్పున ఒక్కో వాటాకు ఆర్జనలు మౌలిక మరియు డైల్యూట్ అయిన ఇపిఎస్ రూ.లలో	**1.18**	**1.93**	**0.72**	**2.67**

గమనికలు:

1. స్టాండలోన్ ఫలితాల ముఖ్య సంఖ్యలు ఈ కింది విధంగా:

వ. సం.	వివరాలు	త్రైమాసికం ముగింపు సెప్టెంబరు 30, 2023	అర్ధ సంవత్సర ముగింపు సెప్టెంబరు 30, 2023	త్రైమాసికం ముగింపు సెప్టెంబరు 30,2023	సంవత్సర ముగింపు మార్చి 31,2023
		ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేయనిది	ఆడిట్ చేసినది
I.	నిర్వహణల నుండి మొత్తం ఆదాయం	9,725.56	17,732.71	9,838.79	33,600.72
ii.	ఈ కాలానికి పన్నుకు ముందు నికర ఆదాయం	391.65	640.81	236.94	908.69
iii.	ఈ కాలానికి పన్ను తర్వాత నికర ఆదాయం	280.98	460.82	171.02	654.42

2) పైన పేర్కొన్నబడినది సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 కింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో దాఖలు చేసిన త్రైమాసిక ముగింపు ఆర్థిక ఫలితాల సవివరమైన స్వరూపానికి సంగ్రహరూపం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి స్వరూపం స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia.com) లో లభ్యమగును మరియు కంపెనీ వెబ్‌సైట్ www.sharatindustries.com లో చూడవచ్చును.

3) గత కాలాల అంకెలు.. ప్రస్తుత కాలాల వివరణకు సరిపోల్చుటకు అవసరమైన చోట తిరిగి సమీకరించబడినవి.

ప్రదేశం : నెల్లూరు

తేదీ : 14 నవంబరు, 2023

ఎస్.ప్రసాద్ రెడ్డి

మేనేజింగ్ డైరెక్టర్

(డిఐఎన్ : 00069094)

అరాచక వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపుదాం..టీడీపీ, జనసేన

విశాలాంధ్ర – కావలి: అరాచక వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపుదామని నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు, నియోజకవర్గ జనసేన ఇంచార్జి అలహరి సుధాకర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొన్న తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు ఒకరిని ఒకరు పరిచయం చేసుకున్నారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, ఇరు పార్టీల నేతలు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన నాయకులు, కష్టపడే యువత కలిసి ఉమ్మడిగా పనిచేసి ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అరాచక, దుర్మార్గపు పాలన నుంచి ప్రజలకు ఉపసంహారణ కలిగించాలని కోరారు. త్వరలో కమిటీ సమావేశాలు నిర్వహిస్తామని, ఇరు పార్టీల నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జిల ఆదేశానుసారం ఒక ప్రక్రియ ప్రకారం పార్టీ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, జనసేన ఇంచార్జ్ అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ నాయకులందరూ ఇరు పార్టీల వారికి అందుబాటులో ఉంటామని,

ఎన్నికల వ్యవస్థ తీరు పూర్తిగా మారిపోవడంతో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, అనుభవజ్ఞులైన నాయకులు, కష్టపడే యువత కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. అన్నదమ్ములవలె పనిచేసి కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీల జెండాను కలిపి ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. "తెలుగుదేశం, జనసేన పార్టీల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ చేసిన నినాదాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, జనసేన నాయకులు పొబ్బా సాయి విటల్, రిషికేశ్, అలా శ్రీనాద్, తదితరులు పాల్గొన్నారు.

27న ప్రకాశం, నెల్లూరు బీసీ సంఘం సమావేశం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : కందుకూరులో ఈనెల 27వతేదీన జరగబోవు "బీసీ సదస్సు"ను విజయవంతం చేయాలని "ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం" నెల్లూరు ప్రకాశం జిల్లాల అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుకేశన శంకరరావు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన కందుకూరులో జరిగే రాష్ట్రస్థాయి " బీసీ సదస్సు"ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గం బీసీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సహకరించాలని కోరారు. అలాగే జనగణన వెంటనే నిర్వహించాలన్నారు. పార్లమెంటులో ఆమోదించబడిన మహిళా బిల్లులో ఓబిసి మహిళా వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త గోనుగుంట బ్రహ్మానంద శర్మ, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు విజయమ్మ, మాజీ వలేటివారిపాలెం మండల ఎంపీపీ బండారు మాధవి, నియోజకవర్గ మహిళ నాయకురాలు సుబ్బాయమ్మ, బీసీ నాయకులు షేక్ రఫీ, మహంకాళి భీమయ్య, పెరుగు నాగరాజు, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ నాగరాజు, ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి శివ బ్రహ్మాచారి, చింతకుంట రమణమ్మ, రాష్ట్ర నాయకులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మూడు అజెండాలు తిరస్కరణ

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం:బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అధ్యక్షతన సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మొత్తం 58 అజెండాలను ప్రవేశపెట్టారు. వీటిలో 3 అజెండాలను తిరస్కరించారు. మిగతా అజెండాలను కౌన్సిలర్స్ అందరూ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్‌తో పాటు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కామాక్షితాయికి లక్ష కుంకుమార్చన

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం:జొన్నవాడ గ్రామంలో వెలసినమల్లికార్జునస్వామి కామాక్షి తాయి అమ్మ వార్లకు బుధవారం లక్ష కుంకుమర్చన పూజ నిర్వహించారు. లక్ష కుంకుమార్చనకు ఉభయకర్తలుగా బెంగుళూరు చెందిన దండు వెంకటరమణయ్య దంపతులు, సరస్వతి వ్యవహరించారు. ఈ సంద ర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ పొట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు ఉభయకర్తలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో అధిక సంఖ్య భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

విడవలూరులో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-విడవలూరు : విడవలూరులో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రెండవ దినాన పుస్తక ప్రదర్శన మాదకద్రవ్యాలపై అవగాహన పుస్తకపఠన ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ సురేంద్ర, ఎన్జీవో శేఖర్ లైబ్రేరియన్ మేడం వాణి పాల్గొన్నారు. డాక్టర్ సురేంద్ర మాదకద్రవ్యాలు సిపిఆర్ స్నేక్ బైట్ స్కార్పియన్ బైట్ లపై అవగాహన గురించి చాలా చక్కటి సందేశానిచ్చారు. విడవలూరు గ్రామస్తులు విడవలూరు గ్రంథాలయంలో జరుగుతున్నటువంటి వారోత్సవాలకు పెద్దలు తమ పిల్లలను గ్రంథాలయ వారోత్సవాలకు పంపించాలని లైబ్రేరియన్ నిరూప కోరారు.

పి.ఎం. విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం- నళినీ దేవి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : విశ్వ కర్మలు దేశ నిర్మాతలని, అటువంటి విశ్వ కర్మలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ పి.ఎం.విశ్వకర్మ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర మీడియా విభాగం ప్యానలిస్ట్, కందుకూరు నియోజక వర్గ బిజెపి ఇంఛార్జి ఉన్నం. నళినీ దేవి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ పథకం విశ్వ కర్మ కుటుంబంలోని ఒక్క సభ్యునికి మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ఈ పథకానికి కార్పెంటర్లు, పడవలు తయారు చేసేవారు, పనిముట్లు తయారు చేసేవారు, బ్లాక్ స్మిత్ లు, సుత్తులు,టూల్ కిట్లు తయారు చేసే వారు, తాళాలు తయారు చేసేవారు, గోల్డ్ స్మిత్ లు, కుండలు తయారు చేసే వారు, శిల్పులు, చర్మ కారులు, తాపీ మేస్త్రిలు, బట్టలు,చాపలు,చీపుర్లు తయారు చేసే వారు, బొమ్మలు, ఆట వస్తువులు తయారు చేసే వారు, క్షురకులు, పూలు అల్లే వారు, రజకులు, టైలర్లు, చేపల వలలు తయారు చేసే వారు ఈ పథకానికి అర్హులుగా గుర్తింప బడినట్లు ఆమె తెలియ జేసారు. అర్హత వున్న ం91 85220 37395 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మర్రిపాడులో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-మర్రిపాడు :మండల కేంద్రం లోని స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఇంచార్జి లైబ్రరీయాన్ నారాయణరావు,విద్యార్థునుల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.పుస్తక ప్రదర్శనను గ్రామ సర్పంచ్ బీబీజన్ మరియు మర్రిపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యారాలు పద్మలత రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. పుస్తక ప్రదర్శన సందర్బంగా ముందుగా చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేశారు. గ్రంథాలయ వారోత్సవాలను రెండురోజులు పాటు నిర్వ హిస్తున్నట్లు ఇంచార్జి లైబ్రరయాన్ నారాయణ రావు,బిడిసిఎల్ నిర్వాహకులు శ్రీనివాసులు తెలిపారు.

ఏపీకి జగనే ఎందుకు కావాలంటే...

విశాలాంధ్ర-మర్రిపాడు :మర్రిపాడు మండలం అల్లంపాడు సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు మేకపాటి.విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లంపాడు సచివాలయంలో సచివాలయ కన్వీనర్ మౌలాలి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనువాసులు నాయుడు ప్రసంగించారు.స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి 13 కోట్ల రూపాయలు కేవలం అల్లంపాడు సచివాలయం పరిధిలో వివిధ పథకాల రూపంలో లబ్ధిదారులకు అందించారన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంగళరెడ్డి, మండల యువ నాయకుడు చంద్ర. నారాయణస్వామి,గంగినేని. విజయ్ కుమార్,పద్మారావు, పంచాయతీ కార్యదర్శి కిషోర్ పాల్గొన్నారు.

పీహెచ్సీని సందర్శించిన లెపర్సి జిల్లా అధికారి

విశాలాంధ్ర-ముత్తుకూరు: జిల్లా లేపర్సి, టిబి కంట్రోల్‌అధికారి బుధవారం ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి బుధ, శని వారాల్లో వేసే ఏకాలను సక్రమంగా వేస్తున్నారా లేదా అని రికార్డులను పరిశీలించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ నుండి వచ్చే కార్యక్రమాలకు సంబంధించిన లక్ష్యాలను క్రింది స్థాయిలో అమలు చేస్తున్నారా లేదా అని కూడా పరిశీలించారు. అలాగే హాస్పిటల్ పరిధిలో లేబర్ సి కేటగిరి మందులు, ఎయిడ్స్ పేషెంట్స్ కు అవసరమైనటువంటి మందులు, వారి ఆరోగ్య స్థితిగతులపై స్థానిక వైద్యాధికారి చైతన్య రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్, ఫార్మసీ లను కూడా పరిశీలించి రికార్డులను కూడా సక్రమంగా నిర్వహిస్తున్నందుకు ఆయన ఆనందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ నర్సింహులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: ఎంపీపీ వజ్రమ్మ

విశాలాంధ్ర -మనుబోలు : అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ వజ్రమ్మ పేర్కొన్నారు. మనుబోలు మండలం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశంలో ముందుగా ఎంపీపీ వజ్రమ్మ మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశంలో చర్చించుకున్న సమస్యలు పరిష్కారం అయ్యాయా లేదా పరిష్కారందిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా గ్రామాల్లో నీరు కరెంటు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయా శాఖల అధికారులు సర్పంచ్‌లకు సరైన సమాధానం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలపై చర్చ తప్ప సజావుగా సమావేశం సాగింది. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కార్తీక్ ,వైద్యాధికారి ఇందిరా క్రాంతి పథకం ఏపీఎం, వనజాక్షి ,ఏపిఓ రాజమ్మ తదితరులు తమ శాఖల వివరాలను సర్వసభ్య సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి జహీర్ భాషా, హౌసింగ్ ఏఈ రవికుమార్, జడ్పిటిసి చిట్టమూరు అనితమ్మ, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, హౌసింగ్ ఏఈ రవికుమార్, అన్ని గ్రామాల సర్పంచులు, బందుల వేణు గోపాల్, తుపిలి వెంకటయ్య, చిమ్ముడు గుంట ఏడుకొండలు ,ఎంపీటీసీలు రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి సోనీ ,కృష్ణవేణి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన బాలలకు సన్మానం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట :ఏ ఎస్ పేట మండలంలో వివిధ పాఠశాలల్లో చదువుతూ జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఏఎస్పేట హెడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెలగపాటి వెంకటేశ్వర్లు ప్రశంసా పత్రాలు అందజేశారు.వెలగపాటి వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు వెలగపాటి శివ రామయ్య ,చెన్నమ్మ జ్ఞాపకార్థం హెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ పేట మండల ఉన్నత పాఠశాలల విద్యార్థులు జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో ఆటలు, డ్రాయింగ్ ,వక్రత్వము పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.సర్టిఫికెట్లు శాలు వాలతో సన్మానించారు. విద్యార్థులు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఎంఈఓని సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులను కూడా సన్మానించారు.

ఇళ్లకు వెళితే సమస్యలు తెలుస్తాయి

విశాలాంధ్ర-ముత్తుకూరు:జగనన్నే మనకు మళ్లీ ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి అనే కార్యక్రమం కింద ప్రతి వాలంటీర్ ప్రతి ఇంటికి వెళ్లి అక్కడ వారికి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయేమో వారు తెలిపే అవకాశం ఉంటుందని మండల సచివాలయ గృహసారధుల నెల్లూరు శివప్రసాద్ తెలిపారు.అందువల్ల ప్రతి వాలంటీర్ రోజుకు 15 ఇళ్ళను వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. జగనన్నే మనకు ఎందుకు కావాలి అనే కార్యక్రమం మల్లూరు సచివాలయం లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల జాబితాను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ, ఎంపీడీవో లక్ష్మణ కుమార్, రాష్ట్ర హార్టికల్చర్ యూనివర్సిటీ కమిటీ మెంబర్ దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు వారి పాలెం సర్పంచ్ అన్నాబత్తిన కృష్ణవేణి, సచివాలయ గృహ సారధులు రంగనాథ్, అన్నా బత్తిన వెంకటాచలం, స్థానిక వైసీపీ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట : విద్యార్థులు గ్రంథాలయాలు ద్వారా పుస్తక పఠనం చేస్తే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని గ్రంథాలయ అధికారి శ్రీనివాసరాజు తెలిపారు. ఏఎస్ పేట శాఖా గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులుగా గ్రంథాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రంథాలయాల్లో సభ్యత్వాలు తీసుకొని పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్లి చదువుకోవచ్చు అని ప్రతి ఒక్కరు సభ్యత్వాలు తీసుకోవాలని విద్యార్థులను కోరారు. ఏఎస్పేట కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ ఉపాధ్యాయులు విద్యాలయంలోని పిల్లలు గ్రంథాలయాన్ని సందర్శించారు.

జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డితో మాజీ మంత్రి నారాయణ భేటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 2024లో గెలుపుపై సుదీర్ఘ చర్చ నెల్లూరు గోమతి నగర్ లోజనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డిని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 2024లో టీడీపీ - జనసేన కలిసి పని ఎలా చేయాలి...వైసీపీ అరాచక పాలనకి ఎలా స్వస్థి పలకాలన్న దానిపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగరాధ్యక్షులు మామిడాల మధు, పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్వర్‌పై దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మెన్ మున్వర్ బాషాపై దాడి జరగడం హేయమైన చర్య అని ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ జియా ఉల్ హక్ అన్నారు. మున్వర్ పైహత్యాయత్నానికి పాల్పడ్డ కిషోర్ రెడ్డిపై తక్షణం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ జియా ఉల్ హక్ నెల్లూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ మున్వర్ బాషాపై జరిగిన దాడి ఘటనపై మాట్లాడారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, ముస్లిం సమాజానికి అండగా నిలిచిన మున్వర్ పై కిషోర్ రెడ్డి అనే వ్యక్తి హత్యాయత్నం చేయడం హేయమైన చర్య అని అన్నారు. దాని వెనుక ఎవరున్నారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలోముస్లింసంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సాభీర్ ఖాన్, అల్లాద్దీన్, యునుస్, ముజీబ్, హఫీజ్, గఫూర్, సిరాజ్, రఫి పాల్గొన్నారు.

ప్రభుత్వపాఠశాలలో మెరుగైన వసతులకోసం
అదాని ఫౌండేషన్ కృషి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ జిల్లా పరిషత్ హైస్కూల్ కృష్ణపట్నం, ముత్తుకూర పాఠశాలలో మౌళిక వసతులు కల్పనకు కృషి చేస్తుందని ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ తెలిపారు. బుధవారం ఉదయం,హైస్కూల్‌లో డెవలప్‌మెంట్ నీడ్ అసెస్‌మెంట్,ప్లానింగ్ కోసం హెచ్‌ఎమ్‌లు ఉపాధ్యాయులు, సిబ్బందితో పోర్ట్‌లో సమావేశం నిర్వహించారు. పాఠశాలకు అవసరమైనఅన్ని మౌలిక వసతులతో పాటు పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ,కార్పొరేట్ అఫైర్స్ జిఎం.కె.మృత్యుంజయ్ రామ్, డాక్టర్ సిహెచ్.రమేష్ బాబు,టి. అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ విగ్రహాన్ని సుందరీకరించాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ఇందిరా గాంధీ విగ్రహాన్ని సుందరికరించాలని మేయర్‌కు వినతినగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని సుందరీకరించాలని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, పిసిసి సభ్యులు తలారి బాలసుధాకర్ బుధవారం వినతి పత్రం సమర్పించారు. బాలసుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పెయింటింగ్ వేయించి ఆ ప్రాంతంలో పూల అలంకరణతో సుందరీకరించాలనిమేయర్ స్రవంతి జయవర్ధన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఫజులుద్దీన్, సాయిరామ్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

ఆన్లైన్ మోసాల బారిన పడవద్దు..లోన్ యాప్స్ పట్ల అప్రమత్తం:ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ:ఆన్లైన్ మోసాల బారిన ప్రజలు పడకుండా అవగాహన ఉండాలని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్. మున్నా అన్నారు. స్థానిక సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం ఆన్లైన్ లోన్ యాప్ ల పై అప్రమత్తంగా ఉండాలని బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ ముఖ్యంగా లోన్ యాప్స్ ల పట్ల అప్రమత్తంతో ఉండాలన్నారు. గతంలో లోన్ యాప్స్ ద్వారా లోన్లు పొందిన బాధితులు, ఆ యాప్ల నిర్వాహకుల వేధింపులకు తాళలేక పలువురు బాధితులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ లను సైతం, ఆన్లైన్ లోన్ యాప్ ల నిర్వాహకుల వేధింపులకు గురి చేశారని గుర్తు చేశారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యేలను వేధింపులకు వారిని పోలీసులు గుర్తించి తగు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రజా ప్రతినిధులైన వాళ్లే, లోన్ యాప్ ల నిర్వాహకుల నుంచి వేధింపులకు గురయ్యారని, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ యాప్ల ద్వారా రుణాల పొందిన వారి మొబైల్ ద్వారా, వ్యక్తిగత సమాచారాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. బాధితులు తీసుకున్న లోను కట్టలేని యెడల, బాధితుల వ్యక్తిగత మొబైల్ లకు సైతం ఫోన్ చేసి వాళ్లను కూడా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఉన్న లోన్ కట్టలేని పరిస్థితులలో బాధితులను వేధింపులకు గురి చేయడమే కాక, వాళ్ల మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాలలో ఉంచుతామని వేధిస్తున్నారన్నారు. దాంతో బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తతతో ఉండాలన్నారు.లోన్‌యాప్‌ల ద్వారా వేధింపు లకు పాల్పడుతున్న బాధితులు ఆత్మహత్యలకు పాల్పడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయా లని కోరారు. లేని పక్షంలో ఆన్లైన్ మోసాల బారిన పడిన బాధితుల కోసం తమ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వాట్సాప్ 9177441300 ను విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ నెంబర్కు తమ సమస్యను వాట్సప్ ద్వారా తెలియజేస్తే, జిల్లా పోలీసు ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు గౌస్ బాషా, బాదుల్లా, సుభాని, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో వరస చోరీలకు విఫలయత్నం

విశాలాంధ్ర-బిట్రగుంట:బోగోలు మేజర్ పంచాయతీలో తాళాలు వేసిఉన్నఇళ్లనులక్ష్యంగాచేసుకుని మంగళవారం రాత్రిగుర్తుతెలియనిదొంగలుచోరీకివిఫలయత్నం చేశారు అయితేచోరీకి ప్రయత్నించిన ఇండ్లలోఎలాంటి నగదు, నగలుదొరకకపోవడంతో దొంగలప్రయత్నంఫలించలేదు రాజావీధిలోనిడాక్టర్ ఆనందసాగర్ ఇంటిలో అద్దెకు ఉంటున్నరైల్వే ఉద్యోగితనతండ్రిఅనారోగ్యం కారణంగా విజయవాడలోని ఆసుపత్రికివెళ్లి ఉన్నాడు. ఆఇంటి ఇనుపగడిని గడ్డపారతోతొలగించి లోపలికి ప్రవేశించిన దొంగలు ఇల్లంతాసోదాచేశారుచిన్నచిన్న వస్తువులుతప్ప ఇంటిలోవిలువైన వస్తువులేమీదొరకకపోవడంతో వెనుదిరిగివెళ్ళి పోయారు. అదే సమయంలో ఇంటిలో లైట్ వెలుగుతుండడంతో గమనించిన పనిమనిషి డాక్టర్ సాగర్‌ను నిద్రలేపగా వారు పోలీస్ డైల్‌కు ఫోన్ చేశారు. ఉదయాన్నేఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీ లించారు. ఇదే తరహాలో సాజిద్ మహల్ వీధిలో కూడా రెండు ఇండ్లలో దొంగలు చోరీకి యత్నించి ఏమీ దొర కక పోవడంతో వెనుతిరిగారు. అయితే దొంగల ప్రయ త్నం సీసీ కెమెరాలలో రికార్డుఅయ్యింది ఈ విషయమై బిట్రగుంట ఎస్సైశేఖర్ బాబును వివరణకోరగా దొంగతనాలు జరిగినట్లు తమకు ఎలాంటిఫిర్యాదులు అందలేదన్నారు. అయినా విచారించి తగుచర్యలు తీసుకుంటామన్నారు.

గిరిజనులపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కావలి : సిద్ధారెడ్డిపాలెం గిరిజనులపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో కు గ్రామస్థులతో కలిసి వినతిపత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ దగదర్తి మండలం శిద్ధారెడ్డిపాళెం గిరిజనులపై అగ్రవర్ణాల దాడులు ఆపాలని కోరారు. దగదర్తి మండలంలోని శిద్ధారెడ్డిపాళెం గిరిజన తాండాలో రెడ్డి కులస్థులు, గ్రామంలోని పాఠశాల స్థలం 8 ఎకరాలు ఆక్రమించారని, ఇప్పుడు 72 సెంట్లు మాత్రమే ఉందని తెలిపారు. ఈ భూముల విషయంపై, మా భూముల ఆక్రమణ విషయంపై కూడా సమస్య ఉందని తెలిపారు. మొన్న జరిగిన సంఘటన ఆసరాగా చేసుకొని ఏడు మందిపై 307 సెక్షన్ ఐ.పి.సి. కింద కేసు పెట్టి జైలుకు పంపించినారని తెలిపారు. అవతల పక్కవారిపై కూడా కేసులు ఉన్నాయన్నారు. ఈ విషయంపై విచారణ జరిపించి గిరిజనులకు రక్షణ కల్పించి అధికార పార్టీని అడ్డుపెట్టుకుని దాడులు చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుని, గిరిజనుల భూములకు రక్షణ కల్పించి, గిరిజనులపై తరచూ దాడులు చేస్తున్నవారిపై కఠిన చట్టాలను ఉపయోగించి శిక్షించాలని కోరారు. బెయిల్ రాకుండా సిడిపైల్‌ను పోలీసులు పంపించలేదని ఆర్డీవోకు తెలియచేసారు. అయితే ఈవిషయాన్ని ఎస్పీకి విన్నవించాలని తెలియచేసారు. తాళ్ళపాలెం దళిత మహిళలకు ఎల్‌పిసి కింద భూములు ఉన్నాయని, ఈ విషయాన్ని కలెక్టర్‌కు తెలియచేస్తానని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం ప్రసన్నమ్మ, బుక్కి నాయకమ్మ, శ్రీను నాయక్, ప్రసాద్‌నాయక్, మద్దెల లలితమ్మ, జరుగుమల్లి విజయరత్నం, ముక్కు మోహన్‌రావు, సుశీలమ్మ, వందలాది మహిళలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాల వారు ఈరోజు వైసిపికి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరేపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు లక్కంరాజు సుధాకర్ వర్మ ఆధ్వర్యంలో వారంతా పార్టీలో చేరగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వారిని సాదరంగా ఆహ్వానించారు. గొల్లపూడి సత్యం, కుమ్మరి వేంకటేశ్వర్లు, దోనేపూడి నరసింహం, మర్లపాటి మైకేల్,కుమ్మరి రవి, ఎండ్లూరి నతానియేలు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వీరేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు మోదుగల గురవయ్య, పార్టీ నాయకులు లక్కంరాజు నరేష్ వర్మ, ఆదినారాయణ రాజు, కందగట్ల సత్యం, నాగరాజు, మహేష్, చాగల్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులు, నాయకులు వల్లూరి వెంకటరమణయ్య, వర్ధినేని శ్రీనివాసులు, రాయపాటి మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డియం

విశాలాంధ్ర - కావలి: నవంబర్ 16వ తేది గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు “డయల్ యువర్ డియం” కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు బుధవారం తెలిపారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యం :కార్మిక శాఖాధికారి సుజాత

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రభుత్వ పథకాలు కార్మికులకు అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని కందుకూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుజాత అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో బుధవారం సీనియర్ పెయింటర్స్ కి అభినందన సభ జరిగింది. ఈ అభినంద సభకు స్కందపురి పెయింట్ వర్కర్స్ అధ్యక్షులు జమ్మలమడుగు రవి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏ ఎల్ ఓ సుజాత మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయని తెలిపారు. కార్మికులు ఏ సమస్య ఉన్న కార్మిక శాఖ కార్యాలయానికి నేరుగా రావచ్చని అన్నారు. యూనియన్ అధ్యక్షులు జమ్మలమడుగు రవి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న కార్మికులు ఏఐటీయూసీ నాయకత్వాన యూనియన్ ఏర్పాటు చేసుకొని సమైక్యంగా సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. అనేక సంవత్సరాలుగా పెయింట్ మేస్త్రీలుగా పనిచేస్తున్న సీనియర్లను సన్మానించుకోవటం ఆనందంగా ఉందన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ నాయకత్వాన ఎన్నో ఉద్యమాలు కొనసాగించాయని అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం కార్మికులంతా సమైక్యంగా ముందుకు సాగాలని కోరారు. సమావేశం అనంతరం సీనియర్ పెయింట్ వర్కర్స్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పి.బాలకోటయ్య, కార్యదర్శి వై. ఆనందమోహన్, స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిట్రా శ్రీను, జొన్నాదుల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.